విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ప్రముఖుల పర్యటన పేరుతో పర్యావరణ విధ్వంసం

సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ: దేశ ప్రధాని, ముఖ్యమంత్రి లాంటి ప్రజా ప్రతినిధులు విశాఖ పర్యటనకు వస్తే మనుషులే కాదు చెట్లు కూడా బలవుతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు విమర్శించారు. గత నవంబరులో ప్రధాని ఒక గంట సభ కోసం విశాఖ ఆంధ్ర విశ్వ విద్యాలయంలో కొన్ని సంవత్సరాలుగా ఉన్న మహా వృక్షాలను తొలగించి పర్యావరణాన్ని ధ్వంసం చేశారని అన్నారు. స్వయంగా సిపిఐ తరుపున కలెక్టర్‌ని కలిసి తొలగించిన చెట్ల స్థానంలో కొత్త చెట్లు నాటమని కోరామని, ఈ రోజుకీ అతీగతీ లేదని చెప్పారు. తాజాగా పెందుర్తిలోని శారదా పీఠానికి ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో చిన ముషిడివాడ జంక్షన్ నుండి రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించడం ఎంత వరకు సమంజసమో? పాలకులు ఆలోచించాలని అన్నారు.

కలెక్టర్ డా.ఎ .మల్లికార్జునకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: 13వ జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారు స్పెషల్ సమ్మరి రివిజన్ -2023 నందు రాష్ట్ర స్థాయిలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఉత్తమ విధానాలు అవలంబించిన అధికారులకు అవార్డ్స్ ప్రకటించింది. కలెక్టర్ డా.ఎ .మల్లికార్జుకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు ప్రకటించింది. ఈయన విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రం వేదికగా ఈ నెల 25వ తేదీన జరుగు జాతీయ ఓటరు దినోత్సవం నందు గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు.

2030 నాటికి దేశ విద్యుత్తు రంగం సుస్థిరవృద్ధి

విశాలాంధ్ర - మధురవాడ: సంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా విద్యుత్ ఉత్పాదనను మెరుగు పరుచుకుంటూ 2030 నాటికి దేశ విద్యుత్తు రంగం సుస్థిరవృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తుందని ఎన్‌టిపిసి విశ్రాంతి అధికారి పి.శివరామకృష్ణ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, ఇనిస్టి ట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కాలుష్యం వెదజల్లని విధంగా సౌర, పవన వంటి సంప్రదాయేతర విద్యుత్తు ఉత్పాదనను 64.26 శాతం మేరకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుందన్నారు. కార్యక్రమానికి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.భానుపవన్ పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మంగళవారం మాకవరపాలెం మండలం జి.నగరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఉపాధి పనులు జరగడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడంతో ఎమ్మెల్యే ఎంపిడిఒ అరుణశ్రీతో మాట్లాడి ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, నాయకులు పెట్ల భద్రాచలం, హరిబాబు, గ్రామ సర్పంచ్ దేవి పాల్గొన్నారు.

విద్యార్థులకు వివిధ పోటీలు

విశాలాంధ్ర -యలమంచిలి: రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళ వారం పట్టణంలో గల ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్‌కె.గఫూర్ వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన వారికి సిఐ గఫూర్, ట్రాఫిక్ ఎస్సై ఈశ్వరరావు, శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ హృషీకేష్ దాస్ ల చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సిఐ ఎస్. కె.గఫూర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాన్ని నడిపే టప్పుడు తప్పనిసరిగా హెల్మెంట్‌ను ధరించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

339 మందికి ఎన్టీపీసీ వైద్య సేవలు

విశాలాంధ్ర - పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ సిఎస్ఆర్, హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో పరవాడ మండలం కలపాకలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. సంస్థ గ్రూప్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో కలపాకతో పాటు పరిసర గ్రామాలైన బొబ్బిలి, మూల స్వయంభూవరం, పెద స్వయంభూవరం, మరిశవాని పాలెం, గొల్లల పాలెం తదితర గ్రామాల ప్రజలు వైద్య సేవలు వినియోగించుకున్నారు. 339 మందికి వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి అధికారులు ఎస్‌కే సిన్హా, దీపిక లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అంజూ సిన్హా, రుమాడి శర్మ, ఏకే దాస్మో హాపాత్ర, అనిత్ కుమార్, కె.ప్రకాష్ రావు, సర్పంచ్ బొండా కనకారావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అమర్నాథ్‌ను కలిసిన హెచ్‌ఎస్‌ఎల్ రిటైర్డ్ అసోసియేషన్ ప్రతినిధులు

విశాలాంధ్ర - మల్కాపురం: హిందుస్థాన్ షిప్‌యార్డ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను కలిసి తమ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ అండ్ ఎం సి సిరీస్ కార్మి కులను రెగ్యులరైజేషన్ చేయాలని, రిటైర్డ్ ఉద్యోగులకు సెలవు వేతన బకాయిలను వెంటనే ఇచ్చేలా సంస్థతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బి.సత్యానందరావు, బీఆర్ బుగ్గారెడ్డి, జిఎస్ ఆనంద్‌కుమార్, బివిఎన్ పాత్ర, ఎన్‌వి రమణ, జి.గురునాధరావు పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - మునగపాక: గ్రామంలో ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని వాడ్రాపల్లి గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు కోరారు. మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పథకం పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలోని ఉద్దండపురం గ్రామ ంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మేరకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, తదితరులు స్వామి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మరింత సేవాభావంతో పని చేస్తా

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా నందవరపు సోములు నియమితులయ్యారు. నియామక పత్రాన్ని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.గణ బాబు మంగళవారం ఆయనకు అందజేశారు. సోములు టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీకి ఎనలేని కృష చేశారని అందుకు ఆయన్ను పార్టీ గుర్తించి ఈ పదవిని చ్చినట్లు మాజీ ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు.

చేతి వృత్తిదారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



విశాలాంధ్ర - కె.కోటపాడు: విజయవాడలో ఈనెల 30వ తేదీన జరుగు చేతి వృత్తిదారుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని చేతి వృత్తిదారుల జిల్లా కన్వీనర్ ఎర్ర దేముడు కోరారు. మండల కేంద్రంలో మంగళవారం చేతి వృత్తిదారులతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రతి వృత్తిదారుని కుటుంబానికి 25వేల రూపాయలు, 200 యూనిట్ల విద్యుత్తు, ప్రమాదంలో మరణించిన వృత్తి దారుని కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల చేతి వృత్తి దారుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

29న హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్లు జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర - పెందుర్తి: హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్ల జనరల్ బాడీ సమావేశం ఈనెల 29న మాధవధార వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశ మందిరంలో జరుగుతుందని అధ్యక్షుడు చౌదరి అప్పారావు తెలియజేశారు. సోమవారం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించి జనరల్ బాడీ సమావేశం ఎజెండాపై చర్చించారు. ఈ సమావేశంలో 2023 నూతన డైరీని చైర్మన్ సనపల బంగారాజు ఆవిష్కరించి సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పులిసిన శివ ప్రకాష్ రావు, సభ్యులు కే.గణేష్, ఏ.నారాయణరావు, ఎల్లయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: జాతీయ బాలికల దినోత్స వాన్ని మంగళవారం కోసోమ్ గుడ మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ వై.గంసు ఆధ్వ ర్యంలో బాలికలతో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు విలియంకేరి మాట్లాడుతూ విద్యా పరంగా వెనుకబడిన మండలాల పరిధిలో కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష పథకం కింద కస్తూరిబా గాంధీ బాలికా విద్యాల యాల పేరిట పలు పాఠశాలలను ప్రవేశపెట్టిందని తెలి పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: పార స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేజీబీవీ ఎస్‌ఓ ఎస్.జయప్రద మాట్లాడుతూ బాలికలు ఎక్కడికక్కడ వివక్షతకు గురౌతున్నారని, వాటిని ప్రతిఘటించడానికి ప్రశ్నించే తత్వం అల వాటు చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వార సంస్థ ప్రతినిధి టి.కృష్ణారావు, వైస్ ఎంపీపీ ఎస్.కొండలరావు, విద్యార్థినిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: కస్తూరిబా గాంధీ విద్యాలయంలో బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీసీడీఓ డాక్టర్ ఖలీశా బేగం విచ్చేసి బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. అందులో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్ అనే అంశంపై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

అంగన్వాడీలకు గ్రాట్యుటీ చెల్లించాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల: సుప్రీంకోర్టు తీర్పు మేరకు అంగన్వాడీలకు గ్రాట్యుటీ చెల్లిం చాలని సీఐటీయూ మండల కార్యదర్శి జె.దీనబంధు, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకులు ఎం.వెంకటలక్ష్మి, జి.మోధకొండమ్మ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలతో నిరసన తెలిపారు. అంగన్వాడీల సెంటర్ పరిధిలో గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు అనేక సేవలు అందిస్తున్నా కనీస వేతనం చెల్లించడం లేదన్నారు. కనీస వేతనం 26 వేలు చెల్లించి, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు, సెక్టార్ నాయకులు సత్యవతి, రాజేశ్వరి, సింహాచలం, కాంతమ్మ, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

బాదనపాడు రైతులకు న్యాయం చేస్తాం: సీఐ

విశాలాంధ్ర - రావికమతం: బాదనపాడు సర్వే నెంబరు 40లో చరణ్ గ్రూపు ఆక్రమించిన భూములపై రెండు రోజుల్లో సర్వే చేస్తామని సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ హామీ ఇచ్చారు. చరణ్ గ్రూపు తమ భూములను ఆక్రమించుకుని కంచె వేసిందని ఆ గ్రామ రైతులు పిల్లా అచ్చారావు కుమారులు, కుమార్తెలు మూడు రోజులుగా దీక్షలు చేస్తున్న సంగతి తెలిసిందే. రెవెన్యూ అధికార్లు కొత్తకోట సీఐ జోక్యం చేసుకుని న్యాయం చేస్తామని దీక్షలు విరమించాలని రైతులకు సూచించారు.

కార్మిక మహా గర్జనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - తగరపువలస: 32 మంది ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నష్టాల సాకుతో అమ్మే ప్రయత్నం చేస్తోందని, ప్లాంట్ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు విజ్ఞప్తి చేశారు. ప్లాంట్ పరిరక్షణకు స్టీల్ కార్మికులు చేస్తున్న ఆందోళనకు రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న తరుణంలో విశాఖలో 30 న నిర్వహిస్తున్న కార్మిక గర్జనను జయప్రదం చేయాలని కోరుతూ విశాఖ జిల్లా తగరపువలసలో సీపీఐ ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ చర్యను ఖండించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం తాము ఎందులోనూ తీసిపోమని వారికి నచ్చిన పరిశ్రమలను అమ్ముకుంటు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె రెహమాన్, జిల్లా నాయకులు అల్లు బాబు రావు, ఎండి బేగం, వి.సత్యనారాయణ, ఎస్.మురళి, కానూరి రాంబాబు, మావూరి వీర్రాజు, తూతిక సోమరాజు, అల్లం గోవిందరావు, నూలు ఆదినారాయణ, మోర అప్పలరాజు, చిల్ల నరసింహులు, ఏఐటీయూసీ ఆటో కార్మిక సంఘం నాయకుడు రాణా పాల్గొన్నారు.

నర్సీపట్నం: విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఈ నెల 30న జరిగే కార్మిక మహాగర్జనకు మద్దతుగా

సంఘీభావం తెలపాలని సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర కార్మిక మహా గర్జనకు మద్దతుగా సంఘీభావ దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షకు కాంగ్రెస్ పార్టీ నుంచి పిసిసి సభ్యులు మీసాల సుబ్బన్న, టౌన్ అధ్యక్షులు నంగిని వెంకటరమణలు హాజరై తమ మద్దతు పలికారు. ఈ సభను సిపిఐ సీనియర్ నాయ కులు మాకిరెడ్డి దేముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ 26 వేల మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి కార్మిక మహాగర్జన దీక్షను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శిలు మాకిరెడ్డి రామునాయుడు, రాజన దొరబాబు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎల్వి రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గురు బాబు, సన్యాసిరావు, అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివలంక కొండలరావు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుబ్బలక్ష్మి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు జి.రాధాకృష్ణ, నర్సీపట్నం రూరల్ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి: ఈ నెల 30వ తేదీన జరిగే కార్మిక గర్జనను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాయ సింహాద్రి, కో కన్వీనర్ దుక్క ఈశ్వరరావు, శ్రామిక మహిళ ఫోరమ్ మండల కన్వీనర్ లెక్కల లక్ష్మి పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో ఈ నెల 25వ తేదిన అన్ని జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో మలబార్ గోల్డ్ నుతన షోరూం ప్రారంభం

ముఖ్య అతిథిగా మంత్రి గుడివాడ

విశాలాంధ్ర - అనకాపల్లి: ప్రముఖ బంగారు, వజ్రాభరణాల అమ్మకపు సంస్థ అయిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన నూతన వ్యాపార సంస్థను పట్టణంలోని జిల్లా కోర్టు సమీపంలో ప్రారంభించింది. కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. 10 దేశాల్లో 300 షోరూంలు కలిగి ఉన్న అతిపెద్ద సంస్థ ఇప్పుడు అనకాపల్లిలో వ్యాపారం ప్రారంభించడం శుభపరిణామమని అని అన్నారు. ఇక్కడ వచ్చే ఆదాయంలో ఐదు శాతం సామాజిక సేవా కార్యక్రమాలకి కేటాయిస్తామని యాజమాన్యం ప్రకటించడం ఈ ప్రాంత అభివృద్ధికి శుభసూచకమని అన్నారు. మరో అతిథి అనకాపల్లి వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ మాట్లాడుతూ 1993లో కేరళ రాష్ట్రంలో స్థాపించబడిన ఈ సంస్థ నేడు ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద బంగారు ఆభరణాల వ్యాపార సంస్థలో ఒకటిగా పేరుగాంచడం గొప్ప విషయం అని అన్నారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ తమ వద్ద బంగారం, వెండి, ప్లాటినం, వజ్రాభరణాలు అత్యంత మన్నికతో, నాణ్యతతో అనేక రకాల మోడల్ డిజైన్లతో అందు బాటులో ఉంటాయని తెలిపారు. తమ సంస్థకు 2021లో 48వ ఇండియా జెమ్ అండ్ జూవెలరీ అవార్డు, గ్లోబల్ రిటైలర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకుందని తెలియజేశారు. ఆభరణాలు కొనుగోలు చేసిన మొదటి వినియోగదారులకు అతిధులు చేతుల మీదగా వాటిని అందజేశారు. ఈ కార్యక్ర మంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, కార్పొ రేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, వైసీపీ నాయ కులు మందపాటి జానకి రామారాజు, సంస్థ ప్రతిని ధులు పీకే సిరాజ్, స్టోర్ హెడ్ తహసిల్ అహ్మద్, షో రూం మేనేజర్ నాయుడు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

జిల్లా రవాణా అధికారి ఎం.వీర్రాజు

విశాలాంధ్ర - పాయకరావుపేట: రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు అరికట్టేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అనకాపల్లి జిల్లా రవాణా అధికారి ఎం.వీర్రాజు తెలిపారు. 37వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలో బస్సు డ్రైవర్లకు, విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎం.వీర్రాజు మాట్లాడుతూ హెల్మెంట్ ధరించకపోవడం, అతివేగంగా వాహనాలు నడపడం తదితర కారణాల కారణంగా జరిగిన ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. గత నెల డిసెంబర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 28 మంది మృతి చెందగా, 45మంది గాయాలపాలైనట్లు తెలిపారు. సీనియర్ డ్రైవర్‌కు మెమెంటో అంద జేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డీఎస్పీ కె.ప్రవీణ్‌కుమార్, విద్యాసంస్థల డైరెక్టర్ వివిఎస్‌బి బంగార్రాజు, ఎస్సై రమేష్, అసిస్టెంటు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌విఆర్ మూర్తి, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఛార్జి సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు ఏయూకు చినజీయర్ స్వామిజీ ఆగమనం

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయానికి శ్రీ చినజీయర్ స్వామిజీ బుధవారం విచ్చేయనున్నట్టు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల హాస్టల్స్ మధ్య నూతనంగా అభివృద్ధి చేసి, విద్యార్థులకు ఉపయుక్తంగా వినియోగంలోనికి తీసకువచ్చిన సుమారు 16 ఎకరాల క్రీడా మైదానాన్ని చినజీయర్ స్వామీజీ ప్రారంభిస్తారని తెలిపారు. లవ్ అండ్ కేర్ మినిస్ట్రీస్ నిర్వాహకులు, ఏయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ పి.ఏసు పాదం, రాజ రెడ్డి, రామకృష్ణరాజులు సహృదయంతో మైదానాన్ని తీర్చిదిద్ది ఏయూకు అందించిన విషయం విదితమే. అనంతరం విద్యార్థులతో కలసి 108 ఔషధ మొక్కలను నాటే కార్యక్రమంలో స్వామీజీ పాల్గొంటారని తెలిపారు. మైదానంలో శక్తిస్థూపం ఏర్పాటు చేయనున్నారని, ఏయూ క్రీడా మైదానానికి ఉర్జ(సంస్కృతంలో శక్తి అని అర్థం) అని నామకరణం చేయనున్నారని తెలిపారు. అనంతరం బీచ్‌రోడ్డులోని యోగా విలేజ్‌ను సందర్శిస్తారని తెలిపారు. అనంతరం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో విద్యార్థునుద్దేశించి అనుగ్రహ భాషణ చేస్తారని తెలిపారు.

గాజువాకలో సీపీఐ పోరుబాట



విశాలాంధ్ర - గాజువాక: సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు గాజువాక నియోజకవర్గంలో పోరు బాట చేపట్టారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గం కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ జగనన్న కాలనీలో మౌలిక వసంతులు, లబ్ధిదారుల సమస్యలు, టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి, కేటాయంపు ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పట్టణాల్లో సెంటు, పల్లెటూర్లో సెంటున్నర ఇవ్వడం శాశ్వత పరిష్కారం కాదని, పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామంలో మూడు సెంట్లు లబ్ధిదారులకు ఇచ్చి పరిష్కారం చేయాలని అన్నారు. నిర్మాణానికి ఐదు లక్షలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలపై ఈ నెల 30వ తేదీన తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన, ఫిబ్రవరి 6న కలెక్టరేట్ వద్ద, ఫిబ్రవరి 22వ తేదీన రాష్ట్ర రాజధాని విజయవాడలో మహా ధర్నా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక శాఖ కార్యదర్శి కె.అచ్యుతరావు, కె.కృష్ణ, ఎమ్మెస్ అప్పారావు, అప్పలరాజు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పశు సంరక్షణ చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని ఖండివరం గ్రామంలో జెడ్‌పిహెచ్ హైస్కూల్లో పశువైద్యాధికారి గణేష్ ఆధ్వర్యంలో పశుసంరక్షణ పక్షం వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు జూనోటిక్ వ్యాధులు, నివారణ, పశు సంరక్షణ చట్టాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు మనిలక్ష్మణ్, ఋషికిరణ్, గంగునాయుడు, ఏహెచ్‌ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా అందజేత

విశాలాంధ్ర - చింతపల్లి: వైయస్సార్ బీమా మరణించిన కుటుంబాలకు తాత్కాలిక ఆర్థిక భరోసా అని చౌడుపల్లి సర్పంచ్ గెమ్మెల లలిత అన్నారు. ఆ గ్రామ సచివాలయం పరిధిలో అనారోగ్యంతో మరణించిన గేమ్మెలి బాలరాజు దహన ఖర్చుల నిమిత్తముగా ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా ఇన్సూరెన్స్ నగదు పదివేల రూపాయలు అందిం చారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెం ట్ సిహెచ్ తిరుపతిరావు, వడాల్, రవి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చోడవరం: విశాఖకు చెందిన జిమ్ సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చోడవరం శివాలయం వీధిలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సామాజిక కార్యకర్త వర్మల రమణమూర్తి (వాణి ప్రెస్ బాబు) తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో అన్ని వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిమ్‌సర్ ఆసుపత్రి వైద్యులు జి.వి.ఆర్.జ్యోతిర్మయి, నాగార్జున, చైతన్య, హర్దీప్, వినీత రెడ్డి, ప్రియాంక, చిత్ర, రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కెవికి నివాళి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: మహా మహోపాధ్యాయ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర్లు సంస్మరణ సభ అరసం విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్శిటీ ఆర్ట్స్ కాలేజీ ఫిలాసఫీ సెమినార్ హాల్లో జరిగింది. ఫిలాసఫీలో కెవి పిహెచ్‌డి చేసిన విషయాన్ని సభాధ్యక్షులు ప్రొఫెసర్ కెఎస్ చలం గుర్తు చేస్తూ ఇది నిజంగా కెవికి ఫిలాసఫీ డిపార్ట్‌మెంట్ ఇచ్చే అచ్చమైన నివాళి అన్నారు. అరసం ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన ఈ సభలో ప్రొఫెసర్ క్రిష్ణయ్య, ప్రొఫెసర్ సిమ్మన్న, ప్రొఫెసర్ చందు సుబ్బారావు, డాక్టర్ నటరాజ్, డాక్టర్ కెవిఎస్ కొచ్చెర్లకోట, వర్మ, ఫిలాసఫీ డిపార్ట్ మెంట్ హెడ్ ప్రొఫెసర్ వెంకటరావు తదితరులు కెవి సేవలను కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే మానం ఆంజనేయులు కెవితో తనకున్న 60 సహచర్యాన్ని సుదీర్ఘ ప్రసంగంలో సవివరంగా తెలిపారు. పి.శ్యామసుందర్ వందన సమర్పణతో సభ ముగిసింది. ఈ సభలో క్షేత్రపాల్ రెడ్డి, బి.అప్పారావు, రాంప్రభు, ఇస్మఫ్ సుకుమారన్, అరసం కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలి

విశాలాంధ్ర - భీమిలి: సంగివలసలో గల అనీట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మాదక ద్రవ్యాలపై భీమునిపట్నం సెబ్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. సెబ్ జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే 3 నెలల కాలంలో మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా చేయాలనే సంకల్పంతో విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పటిష్టమైన నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలన్నారు. మాదకద్రవ్యాల కోసం సమాచారాన్ని 14500 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా సెబ్ ఎన్ఫోర్స్మెంట్ సూపరెంటెండెంట్ బి.శ్రీనాధుడు, భీమిలి సెబ్ సీఐ వి.రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్య పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - యస్.రాయవరం: పారిశుధ్య సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శిరీషారాణి అన్నారు. మంగళవారం మండలంలో చిన్నగుమ్ములూరు, పెదగుముల్మూరు గ్రామాల్లో ఆమె పర్య టించారు. చిన్నగుమ్ములూరు గ్రామంలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం నిర్మాణం పరిశీలించి పలు సూచనలు చేశారు. పెదగుముల్మూరు గ్రామంలో జాతీయ రహదారి కి ఆనుకుని ఉన్న ప్రదేశంలో చెత్త చెదారం వేయ కుండా చర్యలు తీసుకోవాలని, చెత్త సేకరణ చేసి ప్రత్యేకంగా స్థలంలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల కార్యదర్శి ఎంఎం శ్రీను మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తున్నాయని, దీంతో అభివృద్ధికి ఆటకం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి స్వామి భీమరాజు, సిఐటీయు మండల కార్యదర్శి కె.శంకర్రావు, మహిళా సంఘ నేతలు సీసా విజయలక్ష్మి, ఎస్.ఈశ్వరి, డి.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ల సర్వే చేయండి: కలెక్టర్



విశాలాంధ్ర - పాడేరు: ఇంటింటికి వెళ్లి పివిటిజి ఓటర్ల నమోదు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఓటరు నమోదు, భూముల రీసర్వేపై కలెక్టరేట్ నుండి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. వచ్చేనెల 8వ తేదీలోగా ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. పాడేరు, రంప చోడవరం డివిజన్ల పరిధిలో పివిటిజి ఓటర్ల గణాంకాలపై ఆరా తీసారు. 6 (బి), 7(బి) ఫారాలు సేకరణపై తహశీల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటీడీఏ పీఓ రోణంకి గోపాల క్రిష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, ఎడి సర్వే వై.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళిక

విశాలాంధ్ర - నాతవరం: వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని ఎంపీడీఓ లోకుల యాదగిరీశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో భూగర్భ జలాలు అడుగం టిపోయే తరుణంలో అదనంగా బోరు పైపులైను స్టాక్ సిద్ధం చేశామన్నారు. అవసరమున్న చోట ముందస్తుగా మరమ్మ తులు చేసి అదనంగా పైపులు ఏర్పాటు చేస్తున్నామని, 16 సచివాలయాలకు రూ.3లక్షల చొప్పున మంజూరయ్యాయని, వీటితో మరుగుదొడ్లు నిర్మిస్తునట్లు పేర్కొన్నారు.

సింహగిరిపై ఇదేం కర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర -సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ సింహాద్రి కొండపై గిరిజన కాలనీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో 98వ వార్డ్ కార్పొరేటర్ పిసిని వరాహ నరసింహం పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలు వివరిస్తూ ప్రజల దగ్గర నుండి సమస్యలను సేకరించి సమస్యలను రాసుకొని ముఖ్య అతిథిగా పాల్గొని సంబంధిత జీవీఎంసీ అధికారులకు తెలియ చేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో వారితోపాటు 98వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, గిరిజన కాలనీ ప్రెసిడెంట్ రాజయ్య, టీడీపీ సీనియర్ నాయకులు గెద్దపు సన్యాసి రావు, నాగరాజు, ప్రసాద్, వార్డ్ యువత వైస్ ప్రెసిడెంట్ లోగిస రాజేష్, వార్డ్ యువత సెక్రటరీ దాసరి పైడిరాజు, బంటుబిల్లి రవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఫేస్ యాప్ వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర - నక్కపల్లి: అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వం తక్షణమే ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఐసిడియస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అంగన్వాడీ అధ్యక్షులు దుర్గారాణి మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, అంగన్వాడీలకు ఫేస్ యాప్ రద్దు చేయాలని, పర్యవేక్షణ పేరుతో వేదింపులు ఆపాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ మోనూ చార్జీలు పెంచాలని, గ్యాసును ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలన్నారు. అంగన్వాడీలకు జాబ్ క్యాలండర్ నిర్వహించాలని, వేతనంతో కైడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. తక్షణమే ప్రభుత్వం ఫేక్ యాప్ రద్దు చేయాలన్నారు. గత 7 నెలలగా కాయగూరల బిల్లు చెల్లించలేదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షులు సుబ్బలక్ష్మి, కార్యదర్శి నూకరత్నం, రమణమ్మ, కవిత, లక్ష్మిరాజ్యం, భవానీ, జ్యోతి, పద్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జర్రయిలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: మండలంలోని గేదల భంద పంచాయతీ పరిధిలో ఉన్న జర్రయి గ్రామంలో మెగా ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరాన్ని స్థానిక వైద్య సిబ్బంది మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 60 మంది గిరిజన వివిధ రకాల వ్యాధిగ్రస్తులకు చికిత్స నిర్వహించి మందులను పంపిణీ చేశారు. మండలంలోని గ్రామ సచివాలయం పరిధిలోనున్న పలు గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుందని స్థానిక వైద్యాధికారిణి ప్రేమ చెప్పారు. ఇటువంటి వైద్య శిబిరాలను గిరిజనులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో 104 వైద్యాధికారి సిద్ధార్థ, రత్నకుమారి, హెచ్వి పద్మ, హెల్త్ అసిస్టెంట్ ఎస్ ప్రభాకర్, ఏఎన్ఎంలు కాంత, పూర్ణిమ, రోషిని ఆశా కార్యకర్తలు వాలంటీర్లు 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శంకర ఫౌండేషన్ నేత్ర సమస్యలపై అవగాహన

విశాలాంధ్ర - పెందుర్తి: ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలకు నాణ్యమైన నేత్ర వైద్యం అందిస్తున్న జీవీఎంసీ 93వ వార్డు నాయుడు తోట శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యతగా మంగళవారం ఉదయం ఎన్ఏడి భాష్యం పాఠశాలలోనూ, మధ్యాహ్నం గోపాలపట్నం ఆల్వార్దాస్ కాలేజీలోనూ సుమారు 400 మంది విద్యార్థులకు నేత్ర సమస్యలు, వాటి పరిష్కారంపై డాక్టర్ సుపర్ణ, డాక్టర్ సౌమ్యలు అవగాహన కల్పించారు. కంటి వైద్యంలో అనుసరిస్తున్న నూతన వైద్య విధానం, శస్త్ర చికిత్స విధానాలను వివరించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నేత్రం ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ సీఈవో కెబీఎస్ మణిమాల మాట్లాడుతూ నేడు విద్యార్థులు ఎక్కువగా కంప్యూటర్లు, సెల్ ఫోన్లు వినియో గిస్తున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సకాలంలో కంటి పరీక్షలు చేయించు కోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కే బంగార్రాజు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రమేష్ కుమార్, సీనియర్ మేనేజర్లు వినోద్ కుమార్, సుభాషిని, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సర్పంచ్ పరామర్శ

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో గల కోట్నావల్లి పంచాయతీ చింతకోటు గ్రామానికి చెందిన వంతల బాబురావు, కొత్తవలస గ్రామానికి చెందిన చిలకమ్మా వీరిద్దరూ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ బోంజుబాబు మృతుల కుటుంబాలకు పరామర్శించి ప్రభుత్వ వైఎస్సార్ భీమా కింద తక్షణసాయంగా 10 వేల రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు 20 వేల రూపాయలు సర్పంచ్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఉమా శంకర్, డిజిటల్ అసిస్టెంట్ దిలీప్ కుమార్ రాజ్, వాలంటీర్స్ రవితేజ, వెంకట్, భరత్, మాజీ జెడ్పిటిసి కాసులమ్మ, కన్వీనర్స్ పుష్పలత, పద్మారావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఈ సమాజానికి వెలుగు

విశాలాంధ్ర - కె.కోటపాడు: బాలికలు కుటుంబానికే కాకుండా సమాజానికి వెలుగు లాంటి వారని ఎంపీడీవో కె.శచిదేవి అన్నారు. మంగళవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. బాలురు కన్నా బాలికలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, వారిని ప్రోత్సహించవలసిన అవసరం ఉందని అన్నారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం నుండి స్థానిక మూడు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ మానవహారం నిర్వహించారు. కె కోటపాడు దేవరాపల్లి మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మంగతాయారు, ఐకెపి ఎపిఎం శ్రీలక్ష్మి , బి పి ఏ వెంకటరావు అంగన్వాడి సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

మునగపాక ఎస్ఐగా మహమ్మద్ అలీ

విశాలాంధ్ర -మునగపాక: మునగపాక ఎస్సైగా మహమ్మద్ అలీ మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. చింతపల్లి ఎస్సైగా పనిచేసిన ఆయన బదిలీపై మునగపాక వచ్చారు. ఇంతవరకు ఎస్ఐ గా పని చేసిన భీమరాజును డి సి ఆర్ బి కి బదిలీ చేశారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం బూరుగుపాలెం గ్రామంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌పై దాడి చేసినట్లు ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముందస్తు సమాచారం మేరకు దాడి చేసినట్లు తెలిపారు. ఇసుక తవ్వకాలు రవాణాపై నిషేధం అమల్లో ఉందన్నారు. నిషేధాన్ని ఉల్లంగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర - యస్.రాయవరం: రహదారిపై ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకుంటామని నక్కపల్లి సిఐ వి.నారాయణ రావు తెలిపారు. మంగళవారం మండలంలో అడ్డురోడ్డు, కోనవానిపాలెం, గోకులపాడు, పెనుగొల్లు, ధర్మవరం ప్రాంతాల్లో స్టాప్ డ్రమ్స్ ఏర్పాటు చేశారు. ఈ డ్రమ్స్ ఏర్పాటు చేయడం వల్ల వాహనాలు వేగం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పొన్నాడ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో డిప్యూటీ డీఈఓ తనిఖీ

విశాలాంధ్ర - యస్.రాయవరం: జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్ మండలంలోని పలు పాఠశాలలు తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల వర్క్ బుక్ కరెక్షన్స్ లను ఎకడమిక్ స్టాండర్డ్‌ను పరిశీలించి లోపాలు గల పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇకపై పాఠశాలల్లో వర్క్ బుక్ కరక్షన్స్ లో లోపాలు ఏమైనా ఉన్నా విద్యార్థులు అకాడమిక్ స్టాండర్డు బాగుండకపోయినా సంబంధిత ఉపాధ్యాయులకు ఇదేవిధంగా షోకాజ్ నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేవుపోలవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం నిర్మాణం పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎ. ఎస్. ఎన్. ఎ. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన మత్తు ఇంజక్షన్ల ముఠా

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: విశాఖ వన్ టౌన్ పరిధిలో భారీ మొత్తం మత్తు ఇంజెక్షన్ల రాకెట్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. జాలారిపేట మత్తు ఇంజెక్షన్ల రాకెట్ ను పోలీసులు గుట్ట రట్టు చేశారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాలారిపేట మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న ఒక్కరిని అదుపులో తీసుకుని విచారించగా వారి వద్ద నుంచి 490 మత్తు ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకున్నారు. జాలారి పేటలో నిందితుడుతో పాటు మత్తు రెడ్‌ఆఫ్ ఇంజక్షన్లు సరఫరా చేస్తున్న వారిని కూడా అరెస్ట్ చేశారు.

మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మల్కాపురం: పీవీఎస్ చారిటబుల్ ట్రస్ట్, హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది 26న నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ట్రస్ట్ వ్యవస్థాపకులు, అధినేత పివి సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016లో స్థాపించబడిన ఈట్రష్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు జనవరి 26వ తేదీన మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక గొల్లలపాలెంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. గురువారం నిర్వహించబోయే శిబిరానికి స్థానిక యువతతో పాల్గొనిలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, పివిఎస్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

పాదయాత్ర కాదు పాడె యాత్ర...

ఎమ్మెల్సీ వరుధ కళ్యాణి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ శ్రీమతి వరుదు కల్యాణి మీడియా సమావేశం లో మాట్లాడుతూ పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టుగా లోకేష్ తీరు ఉందన్నారు. వార్ వన్ సైడ్ కాదని, టీడీపీకి సూసైడ్ అన్నారు. 2024లో టీడీపీ కనుమరుగు కావడం ఖాయం అని, ఎంతమంది కలిసొచ్చినా, మా జెండా గద్దెను కూడా కదపలేరని, అబద్ధాలతో పాదయాత్ర చేస్తే జనం చెప్పులతో కొడతారన్నారు. యూత్ ఐకాన్ జగన్ అని, పిట్టలదొరలా బాబు మాటలు ఎవరు నమ్మరన్నారు. లోకేశ్‌ది టీడీపీ పాడెయాత్ర అని, లోకేశ్ పాదయాత్రకు వైఎస్సార్‌సీపీ భయపడుతోందని టీడీపీ నాయకులు అనిత, బోండా, అయ్యన్న తదితరులంతా ప్రగల్భాలు పలుకుతున్నారని, బాబుకే మా పార్టీ భయపడలేదని, లోకేశ్ పాదయాత్రకు మేమెందుకు భయపడాలన్నారు. అతనేమైనా పార్టీ అధ్యక్షుడా? ప్రజల్లో ఏదైనా పదవిలో గెలిచాడా? లేదా ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నాడా? ఏ పదవీ లేని వ్యక్తి పాదయాత్రకు ఎవరైనా స్పందిస్తారు అని కళ్యాణి హేద్దువా చేశారు. టీడీపీ జనం లోకి వెళ్లాక తెలుస్తుందని, పాదయాత్ర అంటే ఏంటో, లోకేశ్ పాదయాత్రను టీడీపీకి పాడెయాత్రగా జనం భావిస్తున్నారన్నారు. యువ గళం కాదని, అది ప్రజల పాలిట ఒక గరళంగా జనం తిడుతున్నారన్నారు. యువతను మోసం చేసిన బాబు తనయుడు ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి అంటూ వాగ్దానాలు చేసి, యువతను దారుణంగా వంచించిన బాబు కొడుకు బాబు పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న గుడ్ షెఫర్డ్ స్కూల్

విశాలాంధ్ర - అనకాపల్లి: గతంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలను వినూత్న రీతిలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు గుడ్ షెఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ ఏ.పాల్ ధర్మదాస్ తెలిపారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి ఫణి కుమార్ హాజ రవుతున్నట్లు తెలిపారు. దేశభక్తిని పెంపొందిం చేందుకు గతంలో 1000 అడుగుల జెండా ప్రదర్శన, కార్గిల్ యుద్ధము, భారత స్వాతంత్ర్య ఉద్యమము వంటి ఎన్నో కార్యక్రమాలు వినూత్న రీతిలో విజయవంతంగా ప్రదర్శించిన ఘనత గుడ్ షెఫర్డ్ స్కూల్‌దే అని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. మరొకమారు విద్యార్థుల దేశభక్తిని పెం పొందించేందుకు, ప్రతిభాపాటవాలను వెలికితీసేం దుకు మరొక ప్రదర్శన సిద్ధమవుతుందన్నారు. ఈ సందర్భంగా ఈనెల 26 గురువారం ఉదయం 9 గంటలకు జెండా వందనం కార్యక్రమం నిర్వహించి, అనంతరం 10 గంటలకు గుడెషెపర్డ్ పాఠశాల ప్రాంగణంలో 28 రాష్ట్రాల, 8 కేంద్రపాలిత ప్రాంతాల విజ్ఞానమున్ను విద్యార్థుల ప్రతిభను కనబరిచేందుకు స్టాల్స్ ప్రదర్శించబడునన్నారు. భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు 20 శకటాలలో అపూర్వ రతిలో కన్నులు విందుగా అనకాపల్లి పట్టణంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించబడుతుందన్నారు. స్టాల్స్ సందర్శకులకు గుడ్షెర్డ్ స్కూలు వారు లక్కీ డ్రా ద్వారా మొదటి బహుమతి గా ట్యాబ్, రెండవ బహుమతిగా గ్రైండర్, మూడవ బహుమతిగా స్మార్ట్ వాచ్ గెలుపొందే అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర - దేవీపట్నం: ఏజెన్సీలోని బాలికలు ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సురేజ్ గోనోరే పేర్కొన్నారు. మంగళవారం రంపచోడవరం మండలం ఇల్లపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో రంపచోడవరం శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ బాలికల దినోత్సవము, భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. దేశంలోనే బాలికల రక్షణ కోసం జాతీయ స్థాయిలో బాలికల దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందని అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల కోసం, మహిళలకు రక్షణ కల్పించే విధంగా అనేక చట్టాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సంధ్యారాణి, అసిస్టెంట్ గిరిజన సంక్షేమ శాఖ అధికారిని రామ తులసి, డాక్టర్ రాధిక, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఫిజికల్ డైరెక్టర్ రామయమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెల్ సిగ్నల్ లేక ఇబ్బందులు

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం మండలంలోని సరుగుడు, సుందరకోట పంచాయతీ గ్రామాలకు సెల్ సిగ్నల్స్ అందకపోవడంతో గిరిజనులు అవస్థలు పడుతున్నారు. సిగ్నల్స్ లేకపోవడంతో అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. సరుగుడు గ్రామంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నుంచి సిగ్నల్స్ రాకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. సరైన సమయానికి సిగ్నల్స్ అందక పోవడంతో ప్రభుత్వం నుంచి అందించే పథకాలు ఆన్‌లైన్ చేసుకోవాలన్న, నెలవారి పింఛన్లు, థంబ్ వేయాలనా సిగ్నల్స్ లేకపోవడంతో తాము నష్టపోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆన్‌లైన్ చేస్తుంటారు. సరైన సమయానికి సిగ్నల్స్ అందక పోవడంతో యువతీ, యువకులు తీవ్రంగా నష్టపోతున్నారు. గిరిజనులు అనారోగ్యానికి గురైతే కనీసం 108కు ఫోన్ చేసే అవకాశం లేకపోవడంతో సమయానికి ఆసుపత్రికి చేరలేక పోతున్నామని వారు తమ గోడు వెలదీసుకున్నారు. బిఎస్ఎన్ఎల్ టవర్ల పరిస్థితి అధ్వానంగా మారిందని కరెంట్ ఎప్పుడు ఆగినా బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ కట్ అవుతుందని, సుందరికోట, సరుగుడు గ్రామాల్లో ప్రైవేటు సెల్ టవర్లు వేగవంతంగా నిర్మాణం చేసి సిగ్నల్ సౌకర్యం అందించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు: డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర - హుకుంపేట: ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆదేశాల మేరకు పాడేరు డివిజన్ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, పోస్టుమెరిక్ వసతి గృహాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె.లీలాప్రసాద్ తెలియజేసారు. మంగ ళవారం మండలంలో గల పెదగరువు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు నిర్వహించిన వైద్య పరీక్షల శిభిరంనకు తనిఖీ చేయడం జరిగింది అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సిబ్బంది కలిసి 510 మంది గాను 247 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త హీనత, చర్మవ్యాధులు, తక్కువబరువు, కంటీ మున్న గు వ్యాధులతో బాధపడుతున్న 26 మందికి పరీక్షిం చి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది అన్నా రు. అన్ని వ్యాధులకు సంబంధించి పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉండాలని వైద్యాధికారి క్షేత్ర స్థాయి సిబ్బంది విధిగా పాల్గొవా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికా రిణి మెహర్ సుమన, జిల్లా ఆసుపత్రి టి.ఇ.ఐ.సి మేనేజర్ కిషోర్, స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సి హెచ్. నాగరాజు పడాల్, ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, పి.హెచ్.సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం

డస్ట్‌బిన్‌ల వ్యవహారంలో అవినీతి ఆరోపణ

విశాలాంధ్ర -యలమంచిలి: యలమంచిలి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నాడు సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి అధ్యక్షతన జరిగింది. ముందుగా విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు మృతికి సంతాపంగా పాలకవర్గం, అధికారులు మౌనం పాటించారు.అనంతరం ప్రారంభమైన సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాల నిధుల విడుదలకు సంబంధించిన తీర్మానాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు.యలమంచిలికి సుమారు 30 సంవత్సరాల పాటు పలు సేవలందించినందుకు గాను పట్టణ మున్సిపల్ కార్యాలయంలో,సన్యాసమ్మ చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ వద్ద ఆడారి తులసీరావు విగ్రహాలను పెట్టుటకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలియజేశారు. పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, కౌన్సిలర్ మరిసీశ్వరరావులు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడమే లక్ష్యంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి క్లీన్ ఆంధ్రప్రదేశ్ ప్రవేశపెట్టారని తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాల సేకరణకు ప్రతి ఇంటికి మూడు చొప్పున చెత్త బుట్టలు పంపిణీ చేయాల్సి ఉన్నందున యలమంచిలి పట్టణంలో సుమారు 18000 వేల ఇళ్లకి 20లక్షల రూపాయలు వెచ్చించి డస్ట్ బిన్ లను కొనుగోలు చేసి గత సంవత్సరం మార్చి నెలలో మున్సిపాలిటీలో పంపిణి చేశారు. అయితే ఇప్పటి వరకు రెండు చెత్త బుట్టలను మాత్రమే పంపిణీ చేశారు.తప్ప మూడో చెత్త బుట్ట అంటే ప్రమాదకర వ్యర్థాలను వేయడానికి ఉంటుందని కూడా కొంతమంది ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొందని,ఇప్పటివరకు ఎందుకు పంపిణీ చేయలేదని వారు మున్సిపల్ అధికారులను నిలదీశారు. తక్షణమే తమకు మిగతా డస్ట్ బిన్ ల యొక్క లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు.ఇదే విషయంపై మున్సిపల్ వైస్ చైర్మన్లు లెక్క తేల్చేవరకు కార్యాలయం నుంచి బయటకు వెళ్ళేది లేదంటూ కార్యాలయంలోనే కూర్చున్నారు.దీనితో రాత్రి 9 గంటల వరకు ఇటు అధికారులు,అటు మున్సిపల్ వైస్ చైర్మన్లు డస్ట్ బిన్ ల లెక్కల్లో మునిగిపోయారు. అప్పటివరకు 13 వేల డస్ట్ బిన్‌లకు సంబంధించి సుమారు 7 లక్షల రూపాయలు అవినీతి జరిగినట్టు మున్సిపల్ వైస్ చైర్మన్లు ఆరోపించారు.

వైసీపీలో చురుకైన పాత్ర పోషిస్తున్న గొల్లవిల్లి

విశాలాంధ్ర - వి.మాడుగుల: పార్టీ పట్ల అంకిత భావం, పార్టీ తరపున గ్రామంలో పోటీ చేసే అభ్యర్థుల విజయానికి తమ వంతు కృషి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు సూచనల మేరకు గ్రామంలో పార్టీ పటిష్టతకు తెర వెనుక ఎనలేని కృషి చేస్తూ తనదైన ముద్ర వేసుకున్నారు ఎం.కోడూరు గ్రామానికి చెందిన గొల్లవిల్లి రాజేష్ కుమార్. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన దగ్గర నుండి పార్టీలోనే ఉంటూ మొదటిసారి శాసనసభ్యునిగా పోటీ చేసిన బూడి ముత్యాలనాయుడు వెంట తిరుగుతూ అప్పట్లో ఎమ్మెల్యే విజయానికి కూడా రాజేష్ తన వంతు కృషి చేసారు. ఎం.కోడూరు గ్రామంలో వ్యవసాయ రైతు కుటుంబంలో జన్మించిన రాజేష్ కుటుంబంలో సోదరుడు గొల్లవిల్లి సంజీవరావు ప్రస్తుతం గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. అలాగే తమ వదిన గొల్లవిల్లి ప్రభావతి గతంలో జెడ్పిటిసిగా సేవలందించారు. ప్రస్తుతం తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. గ్రామంలో గొల్లవిల్లి కుటుంబానికి ప్రజాభిమానంతో పాటు రాజకీయంగా ఉన్నతమైన పదవులు పొందగల్గుతున్నారు. గడిచిన పంచాయితీ ఎన్నికల్లో పార్టీ తరపున సర్పంచ్‌గా పోటీ చేసిన తన అన్న సంజీవరావు విజయానికి ఎంతగానో కృషి చేసారు. ప్రస్తుతం రాజేష్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

ఫేస్ యాప్ నుండి విముక్తి కల్పించాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: అంగన్వాడీలకు కనీస వేతనం సుప్రీం కోర్టు తీర్పు మేరకు అమలు చేయాలని, 26,000 ఇవ్వాలని, గ్రాడ్యుటీ ఇవ్వాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్సీపట్నం ఆర్డీఓ జయరాంకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఆయా సెంటర్లో లేనప్పుడు పిల్లల్ని తీసుకురావాల్సిన బాధ్యత తమదేనని అటువంటి టైంలో ఫేస్ యాప్ ద్వారా అటెండెన్స్ తీసుకోవడం తగదని గుర్తించాలన్నారు. చాలా ప్రాంతాల్లో నేటికీ నెట్వర్క్ పనిచేయని అంగన్వాడీ కార్యకర్తలు ఇబ్బందులకు గురవుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసు అన్నారు. ప్రయోగాలు తమపై మాను కోవాలని వేడుకొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం అప్పలరాజు, ఉపాధ్యక్షులు నవర మణి, కార్యవర్గ సభ్యులు రొంగల సత్య, పులగోరు వరలక్ష్మి, నర్సీపట్నం ప్రాజెక్టు నాయకులు ఘాటీలమ్మ, చిన్నారి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

28న ఉచిత సామూహిక సూర్య నమస్కారాల తరగతులు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరంలో ఈనెల 28వ తేదీన రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని, పతంజలి యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఉషోదయ విద్యాసంస్థల నందు మంత్ర (మంత్ర సహిత) ఉచ్ఛరణతో ఉచితంగా సామూహిక సూర్య నమస్కారాల తరగతులు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యోగ గురువు పుల్లేటి సతీష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు సూర్యోదయం ప్రారంభానికి ముందు ప్రతీ ఒక్కరూ ప్రకృతి దైవమైన సూర్య భగవానుడు ముందు సూర్య నమస్కారాలు చేయడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలియజేశారు. స్త్రీలు, పురుషులు పెద్దలు సూర్య నమస్కారాలు చేయడం ద్వారా కీళ్ల నొప్పులు, అధిక బరువు, మధుమేహం, గుండెపోటు మరియు భయాన్ని కోపాన్ని ఆందోళన తగ్గించుకొవచ్చును అన్నారు. ప్రతి ఒక్కరూ శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సూర్య నమస్కారాలు క్యాలెండర్ కూడా ఇవ్వబడునని తెలియజేసారు. మరిన్ని వివరాలకు 9291 276900 ఫోన్ నెంబర్ సంప్రదించవలసిందిగా పుల్లేటి సతీష్ కోరారు.

సొలభం ఘాట్‌లో ఆటో బోల్తా

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలోని సొలభం ఘాట్ రోడ్డులో ప్రయాణికులతో వస్తున్న ఆటో మంగళవారం బోల్తా పడింది. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే హుటా హుటిన జి.మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చిన వెంటనే వైద్యాధికారి శశికాంత్ వారి సిబ్బంది క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను టీడీపీ నేతలు అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు మత్స్యరాస వరహాల రాజు, టిడిపి ఎస్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్టిబాబు, స్థానిక సీఐ సత్యనారాయణ, తహసీల్దార్ అప్పలస్వామి పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో కొందరు పరిస్థితి విషమంగా ఉండటంతో జి మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రి నుండి మెరుగైన చికిత్స కోసం పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. పచ్చనాపల్లి గ్రామానికి కూడ సన్యాసిరావు కేజీహెచ్‌కు తరలిస్తుండగా మృతి చెందాడు.

ఘనంగా బాలిక దినోత్సవం

విశాలాంధ్ర - రావికమతం: దేశంలో బాలికలకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని వెంకన్న బాబు పిలుపునిచ్చారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండలంలో కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం బాలికలకు ఉచిత విద్య, ఆరోగ్యం, తదితర హక్కులను కల్పించిందన్నారు. వీటిపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అంగన్వాడీ, హెల్త్ సూపర్ వైజర్ లు మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల్య దశలో రక్తహీనత గురించి వివరించారు. అంతకముందు బాలికల హక్కులు, రక్షణ కోసం రాజ్యాంగం కల్పించిన చట్టాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ లు విజయ, సరోజినీ, రాజేశ్వరి, హెల్త్ సిబ్బంది రజని, వెంకటలక్ష్మి, కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు : జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండల కేంద్రంలో

పెదబయలు ఎస్సై పి. మనోజ్ కుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ రాజ్యలక్ష్మి మహిళా పోలీసులతో కలిసి పెదబయలు మండల కేంద్రంలో ఉన్న బాలికల స్కూల్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై బాలికలతో మాట్లాడుతూ బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని అన్నారు. స్త్రీలు అనేక రంగాలలో ఎదిగి గొప్ప స్థాయిలో ఉన్నారని బాలికలు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించి ముందుకు సాగాలన్నారు. ప్రస్తుత సమాజంలో ఎవరి కాలుపై వాళ్లు బ్రతికి గొప్ప స్థాయిలో ఎదగాలని సూచించారు.

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో స్థానిక ఐసీడీఎస్ అధికారులు జాతీయ బాలికల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సీడీపీఓ మనమ్మ మాట్లాడుతూ యుక్తవయస్సులో వచ్చే ఆరోగ్య సమస్యలు, అలాగే బయట వ్యక్తుల వలన వచ్చే సమస్యల గురించి వివరించి, వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలో తెలిపారు. ఎటువంటి సమస్యలున్నా తల్లితండ్రులకు, గురువులకు తెలపాలన్నారు. అనంతరం ర్యాలీ చేపట్టి భేటీ బచావో, భేటీ పడావో అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం నాగసుశీల, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - జికేవీధి: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మరో 10 ఏళ్లు పొడిగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎస్టి కమిషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23తో ఎస్సీ ఎస్టి సబ్ ప్లాను చట్టం కాలపరిమితి ముగిసిందని, అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ సబ్ ప్లాన్ కొనసాగించేందుకు జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకొని మరో పది సంవత్సరాలు పొడిగిస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారన్నారు.